సంచలన దినపత్రిక

# హంస కలం వార్త

PRGI :T/TG/2026/0126/4786/1242




తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :30 ,చీఫ్ ఎడిటర్ : వడ్లే మధుసూదన్ చారి,వెల రూ. 4/-. శుక్రవారం 13-02-2026

## వైట్‌హౌస్‌లో ట్రంప్-నెతన్యాహు కీలక భేటీ



ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అగ్ర రాజ్యంలో పర్యటన ఆసక్తి రేపుతోంది.

ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అగ్ర రాజ్యంలో పర్యటన ఆసక్తి రేపుతోంది. వైట్‌హౌస్‌లో 3 గంటల పాటు ట్రంప్-నెతన్యాహు రహస్యంగా సమావేశం అయ్యారు.ఇక ఇద్దరి సమావేశం తర్వాత ట్రంప్ ట్రూత్ సోషల్ మీడియాలో మిగతా 2లో

## 260 కంపెనీలతో భారత్‌కు బ్రెజిల్ అధ్యక్షుడు



బ్రెజిల్ ప్రెసిడెంట్ లూలా డ సిల్వా భారత పర్యటనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

బ్రెజిల్ ప్రెసిడెంట్ లూలా డ సిల్వా భారత పర్యటనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏకంగా 260 కంపెనీలకు చెందిన డెలిగేషన్‌తో ఆయన మిగతా 2లో

## ఆ సంగతి మర్చిపోయిండ్రా



- కేటీఆర్, హరీష్ రావులు గతంలో పోలీసు అధికారులను ఉద్దేశించి అసభ్య పదజాలంతో దూషించారని, ఆ మాటలు వారు మరిచిపోయారా..? అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రశ్నించారు.
- ఒకవేళ మరిచిపోతే ఆ వీడియోలు పంపిస్తానని, ముందు వారిద్దరు పోలీసులపై వాడిన బూతులకు సమాధానం చెప్పి, ఆ తర్వాతే తన గురించి మాట్లాడాలని బీఆర్ఎస్ సోషల్ మీడియాకు వార్నింగ్ ఇచ్చారు. మిగతా 2లో

## ఆ పాపం రేవంత్‌ను వెంటాడుతూనే ఉంటది

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు.

ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు.'

"మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని అరాచకాలు చేసినా వీరోచితంగా పోరాడిన గులాబీ సైనికులందరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు.

ఆదిలాబాద్ నుంచి ఆలంపూర్ వరకూ పురపాలక సమరంలో మీరు కనబరిచిన పోరాట స్ఫూర్తి బీఆర్ఎస్‌కు కొండంత బలాన్నిచ్చింది, పార్టీలో ఆకాశమంత ఆత్మవిశ్వాసాన్ని నింపింది.

రెండేళ్ల పాలనలో ఘోరమైన పరిపాలనా వైఫల్యాలను మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ ఓటమి భయంతోనే ఈ ఎన్నికల్లో ఇంతటి దౌర్జన్యకాండకు దిగారు.

కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో మొదలైన పరాభవం, పట్టణాల్లోనూ తప్పదనే ఆందోళనతోనే అడుగడుగునా రేవంత్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు

పంచాయతీ ఎన్నికల్లో ఎదురైన పరాభవం పట్టణ ఎన్నికల్లోనూ తప్పదనే ఆందోళన తోనే రేవంత్ అడుగడుగునా అధికార దుర్వినియో గానికి పాల్పడ్డారని మండిపడ్డారు.



మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు.''మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని అరాచకాలు చేసినా వీరోచితంగా పోరాడిన గులాబీ సైనికులందరికీ మిగతా 2లో


## నా పక్కన పైరవీకారులు లేరు.. ఉద్యమకారులే ఉన్నారు



- రాజకీయ పార్టీని తాను కచ్చితంగా స్థాపిస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ పేరుతోనే పార్టీ ఉంటుందని పేర్కొన్నారు.
- జాగృతి రాజకీయ శక్తిగా మారుతుందని తెలిపారు. స్వీయ అస్థిత్వం, ఉద్యమ ఆకాంక్షలు, తెలంగాణ వాదాన్ని నిలబెట్టుకోవడం కోసమే రాజకీయ పార్టీని స్థాపిస్తున్నట్లు పేర్కొన్నారు.

రాజకీయ పార్టీని తాను కచ్చితంగా స్థాపిస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. మిగతా 2లోం

## దేశాన్ని అమ్మింది కాంగ్రెసే



- రాహుల్ వ్యాఖ్యలపై నిర్మల ధ్వజం
- బడ్జెట్‌పై చర్చకు మంత్రి సమాధానం
- "దేశ ప్రయోజనాలను ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) వంటి అంతర్జాతీయ సంస్థలకు తాకట్టు పెట్టింది కాంగ్రెస్ సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వమే.

వాణిజ్య ఒప్పందం పేరిట దేశాన్ని మోదీ సర్కారు అమెరికాకు అమ్మేసిందన్న విపక్ష నేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై కేంద్ర ఆర్థిక మంత్రి

## మాటలు కోటలు దాటితే ఆచరణ గడప దాటది

వారివి అరాచక రాజకీయాలు: హరీశ్ రావు

సీఎం, మంత్రులు సహా కాంగ్రెస్ నేతల అధికార దుర్వినియోగం

గురుకులాలు, ఓయూలో భోజనం బాలేదని విద్యార్థులు రోడ్డెక్కుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఎక్స్ వేదికగా ఆరోపించారు.



గురుకులాలు, ఓయూలో భోజనం బాలేదని విద్యార్థులు రోడ్డెక్కుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఎక్స్ వేదికగా

## 90 శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు కాంగ్రెస్ ఖాతాలో

కాంగ్రెస్ ప్రభంజనం ఖాయం... ఓటర్లు మావైపే నిలిచారు: మహేశ్ కుమార్ గౌడ్

మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలు గెలుస్తామని కాంగ్రెస్ ధీమా

సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనకేం ప్రజల మద్దతు అని వెల్లడి

ఆరు గ్యారంటీల అమలు సానుకూలంగా పనిచేసిందన్న మహేశ్ గౌడ్



తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతోందని మిగతా 2లో

## జగ్గారెడ్డి, ఎంపీ అరవింద్‌పై కేసులు నమోదు చేయాలి



- మున్సిపల్ ఎన్నికల పోలింగ్ రోజున బీఆర్ఎస్ కార్యకర్తలపై , పోలీసు అధికారులపై అనుచితంగా, అసభ్యకరంగా దుర్భాషలాడిన కాంగ్రెస్ నాయకులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.
- సైఫాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో అదనపు డీజీపీకి ఒక వినతి పత్రాన్ని అందజేశారు.
- మిర్యాలగూడ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి , నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్, మిగతాచోట్ల దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ నాయకులపై కేసులు నమోదు చేయాలని, వారిపై పీడీయాక్ట్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్ : మున్సిపల్ ఎన్నికల పోలింగ్ రోజున బీఆర్ఎస్ కార్యకర్తలపై , పోలీసు

## మెజారిటీ స్థానాల్లో విజయం సాధిస్తాం

వారం క్రితం తొలి విడతలో రూ.259.63 కోట్లు విడుదల

రెండు విడతల్లో కలిపి రూ.646.46 కోట్ల నిధులు విడుదల

పెండింగ్‌లో ఉన్న మరో రూ.2,400 కోట్ల నిధులు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు.

రాష్ట్రంలో నాలుగు కొత్త ఎయిర్‌పోర్టుల అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, సహాయం కోరారు సీఎం.

ఈ భేటీలో మామునూరు , కొత్తగూడెం, అంతర్గాం, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు సంబంధించిన పలు అంశాలు చర్చకు వచ్చాయి.

మామునూరు విమానాశ్రయానికి భూ సేకరణ పూర్తి కావడంతో, అవసరమైన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వినతి చేశారు.

అంతర్గాం ఎయిర్‌పోర్ట్ కోసం ప్రత్యామ్నాయ స్థలం గుర్తించినట్లు తెలిపిన సీఎం.. వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని కోరారు.

ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ విషయంలో అదనంగా 249.82 ఎకరాల భూమి కేంద్ర ప్రభుత్వానికి సిద్ధంగా ఉందని సీఎం తెలియజేశారు.



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రంలో నాలుగు కొత్త ఎయిర్‌పోర్టుల అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, సహాయం కోరారు సీఎం. ఈ భేటీలో మామునూరు , కొత్తగూడెం,

## జీహెచ్ఎంసీ విభజనను వ్యతిరేకిస్తున్నాం

మజ్లిస్ పార్టీ ఒత్తిడి, కాంగ్రెస్‌పార్టీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం రాజేంద్రనగర్, మహేశ్వరం వంటి ప్రాంతాల్లోని మజ్లిస్ ఆధిపత్యం కలిగిన ప్రాంతాలను కోర్ జీహెచ్ఎంసీలో చేర్చారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఇప్పటికే కనీస సౌకర్యాలు కల్పించలేకపోతున్న పరిస్థితిలో ఇది మరింత భారమవుతుందన్నారు.



మజ్లిస్ పార్టీ ఒత్తిడి, కాంగ్రెస్‌పార్టీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం రాజేంద్రనగర్, మహేశ్వరం వంటి ప్రాంతాల్లోని మజ్లిస్ ఆధిపత్యం కలిగిన ప్రాంతాలను కోర్ జీహెచ్ఎంసీలో చేర్చారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు.ఇప్పటికే కనీస సౌకర్యాలు కల్పించలేకపోతున్న పరిస్థితిలో ఇది మరింత భారమవుతుందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జీహెచ్ఎంసీ విభజనపై ఎటువంటి అభిప్రాయ సేకరణ చేయకుండా మిగతా 2లో

## క్రీడలలో తృతీయ స్థానం సాధించిన కమ్మరిపల్లి మండల విద్యార్థులు



కమ్మర్పల్లి మండల **ఫిబ్రవరి 12 (హంస కలంన్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల విద్యార్థులు ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో జరిగినటువంటి సాఫ్ట్ బాల్ క్రీడలలో కమ్మర్పల్లి మండలం కు చెందిన విద్యార్థులు తృతీయ స్థానం సాధించారు. రెండు జిల్లాల స్థాయిలో జరిగిన సాఫ్ట్ బాల్ క్రీడలలో కమ్మర్పల్లి మండల విద్యార్థులు తృతీయ స్థానం సాధించేలా కృషిచేసిన కోచ్ రాహుల్ కు, కెప్టెన్ కొత్తపల్లి సూర్య వర్మకి, విజయం సాధించిన విద్యార్థులకు మండలంలోని ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల బృందం సభ్యులు, ప్రధానోపాధ్యాయ బృందం సభ్యులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రూరల్ ఎమ్మెల్యేకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన, రాష్ట్ర, బాల్కొండ కాంగ్రెస్ నాయకులు



భీంగల్ మండల**ఫిబ్రవరి 12 (హంస కలంన్యూస్):** జిల్లా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి స్వగృహానికి గురువారం రోజున రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి జిల్లా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి నీ కలిసి పుష్పగుచ్ఛాలు అందించి, జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## యూరియా బుకింగ్ యాప్ పై రైతులకు, సొసైటీ అధికారులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు



కమ్మర్పల్లి మండల **ఫిబ్రవరి 12 (హంస కలంన్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ ఏరుగట్ల మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలో గల వ్యవసాయ సహకార సంఘం ఫంక్షన్ హాల్ లో గురువారం రోజున ఆయా గ్రామాల రైతులకు, సొసైటీ అధికారులకు, ఎయిర్ గట్ల మండల వ్యవసాయ అధికారి సేరి వైష్ణవ్ యూరియా బుకింగ్ యాప్ వినియోగంపై, ఉపయోగాలపై అవగాహన సదస్సులో సొసైటీ పరిధిలోని రైతులకు, సొసైటీ అధికారులకు అవగాహన కల్పించారు. రైతుల రైతులందరికీ కావలసిన యూరియాను, ఫేర్టి లైజర్ బుకింగ్ యాప్ ద్వారా నే రైతులు తమకు కావలసిన యూరియాను బుక్ చేసుకొని, సమీప డీలర్ వద్ద యూరియా కొనుగోలు చేసుకోవాలని, ఈ యాప్ ద్వారా రైతులకు యూరియా అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. రైతులు అధిక మోతాదు యూరియా వాడవద్దని, మోతాదు తగ్గించుకుంటే రైతులకు, భూసారం పెరుగుతుందని, దిగుబడి పెరుగుతుందని వ్యవసాయ అధికారి వైష్ణవ్ ఆహ్వాన సదస్సులో క్షుణంగా వివరించారు. ప్రతి రైతు యాప్ ను తమ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకుని ఈ యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకోవాలని, రైతులకు ఏమైనా సందేహాలు, సమస్యలు ఉంటే తమ వ్యవసాయ విస్తీర్ణ అధికారుల, తమ దృష్టికి సైతం తీసు తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ అవగాహన సదస్సులో దోంచందా గ్రామ సర్పంచ్, తాళ్ల రాంపూర్ మాజీ సొసైటీ చైర్మన్ పెద్ద కాపుల శ్రీనివాస్ రెడ్డి, తాళ్ల రాంపూర్ గ్రామ ఉపసర్పంచ్ చాట్ల జనార్ధన్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మనీషా, సాయి సచిన్, సీ.ఈ.ఓ. గణేష్, సొసైటీ సిబ్బంది, సొసైటీ అధికారులు, తాళ్లరాంపూర్ సొసైటీ పరిధిలోగల ఆయా గ్రామాల రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

## గల్ఫ్ లో మృతి చెందిన కుటుంబానికి పరిహారం అందించి ఆదుకుంటా

బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లడి...



మోర్తాడ్ మండల **ఫిబ్రవరి 12 (హంస కలంన్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామంలో గల్ఫ్ ( బెహరాన్ ) లో దురదృష్టవశాత్తు మృతి చెందిన సుంకేట్ గ్రామవాసి విలాసాగర్ భాస్కర్ కుటుంబానికి 5 లక్షల పరిహారం అందించి ఆదుకుంటానని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి హామీని ఇచ్చారు. గురువారం రోజున మోర్తాడ్ మండలంలోని గ్రామానికి చెందిన విలాసాగర్ భాస్కర్ గల్ఫ్ లో మృతి చెందిన కుటుంబ సభ్యులను సందర్శించి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. గల్ఫ్ లో మృతి చెందిన కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఐదు లక్షల పరిహారాన్ని గల్ఫ్ మృతి చెందిన కుటుంబ సభ్యులకు అందించి అన్ని విధాలుగా ఆదుకుంటానని ఆయన అన్నారు. అధైర్య పడవద్దని మృతిని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ పరమార్శ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాకులూర్ వనజ నరస గౌడ్, ఉపసర్పంచ్ ఆకుల రాజేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.సీ. గంగాధర్, ఎస్టి మండల కాంగ్రెస్ నాయకులు సుధీర్ నాయక్, పలువురు కాంగ్రెస్ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా







**ఫిబ్రవరి 12 (హంస కలంన్యూస్):** జగద్గిరిగుట్ట పిఎస్ పరిధిలోని కైలాస హిల్స్ కాలనీ లో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజా భద్రతలో పోలీసుల పాత్రను వివరించి సైబరాబాద్ కమిషనరేట్ ఏర్పడిన దగ్గర్నుంచి ప్రజా భద్రతలో ఏవిధంగా ముందు వరుసలో ఉందో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరస్వతి శిశు మందిర్ మరియు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటుచేసి యువతను చెడు వ్యసనాలకు ఏ విధంగా దూరంగా ఉండాలో చెప్పడం జరిగింది. ఇట్లు ఎస్ హెచ్ ఓ జగద్గిరిగుట్ట పిఎస్

# కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేసేంతవరకు కార్మిక వర్గం పోరాడుతుంది!

-సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ రమ




**కరీంనగర్ జిల్లా స్టాపర్ ఫిబ్రవరి 12 (హంస కలంన్యూస్):** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, విబీ జీ రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని, విద్యుత్, విత్తన బిల్లులను, ఉపసంహరించాలని దేశవ్యాప్తంగా కార్మికవర్గం నిర్వహించిన సార్వత్రిక సమ్మె జిల్లాలో జయప్రదంగ జరిగింది. జిల్లా కేంద్రంలోని గీతా భవన్ చౌరస్తా నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు నిరసన ప్రదర్శన అనంతరం పిఎఫ్ ఆఫీస్ రోడ్డులో సభ జరిగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బుచ్చన్న యాదవ్ అధ్యక్షతన జరిగిన సభలో... సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వి.రమ, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి టేకుమట్ల సమ్మయ్య టియుసిఐ జిల్లా కార్యదర్శి జిందం ప్రసాద్, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసరెడ్డి, వివిధ యూనియన్ల, ఫెడరేషన్ల నాయకులు ప్రసంగించారు. భారతదేశ ప్రజలపై, రైతు,కార్మికవర్గంపై కేంద్రపాలక బీజేపీ యుద్ధం ప్రకటించిందన్నారు. యుద్ధాన్ని తిప్పి కొట్టే సత్తా భారత కార్మిక వర్గానికి ఉందన్నారు. కార్మికులు వందల ఏళ్లు పోరాటాలు చేసి సాధించుకున్న 29 చట్టాల స్థానంలో నాలుగు లేబర్‌కోడ్‌ల అమలుకు నోటిఫికేషన్‌తో పాటు రూల్స్‌ను కూడా విడుదల చేసిందన్నారు. ప్రజలందరిపై భారంపడే విధంగా విద్యుత్ (సవరణ)బిల్లు -2025ని తెచ్చింది. గ్రామీణ ప్రాంతంలో ఉపాధికి గ్యారెంటీ కల్పిస్తున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో విబిజీరామ్ జీ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రైతుల నడ్డివిరిచేందుకు నూతన విత్తన బిల్లును తీసుకొచ్చిందన్నారు. మొత్తం ప్రభుత్వరంగాన్ని ప్రయివేటు చేయడం, పబ్లిక్, ప్రయివేటు పార్టనర్‌షిప్ పేరున అన్ని రంగాల్లో కార్పొరేట్లకు ద్వారాలు తెరవడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రజల సొమ్మును ఇన్సెంటివ్‌ల పేరుతో కార్పొరేట్లకు కట్టబెడుతున్నదని, వీటన్నింటిని సమీక్షించిన కేంద్రకార్మిక సంఘాలు, ప్రతిఘటనోద్యమానికి పిలుపునిచ్చాయని అన్నారు. అందులో భాగంగా 2026 ఫిబ్రవరి రోజు సమ్మె జరిగిందన్నారు. బీజేపీ సర్కార్ తన విధానాల నుండి వెనక్కి రాకపోతే బహుళదిన సమ్మెలకు సిద్ధ పడాలని పిలుపునిచ్చారు. భారతదేశ కార్మికవర్గం చేస్తున్న సమ్మెకు వ్యవసాయ కార్మిక, రైతు, ఉద్యోగ సంఘాలు మద్దతు ప్రకటించాయన్నారు. అమెరికాతో చేసుకున్న ఫ్రీ ట్రేడ్ ఒప్పందం వలన జిల్లాలోని మొక్కజొన్న రైతులు తీవ్రంగా దెబ్బతింటారని అన్నారు ఇప్పటికే పత్తి సీజన్ కాలంలో పత్తి దిగుమతి పై ఉన్న 11 శాతం సుంకం ఎత్తివేయడం వల్ల పత్తి రైతు క్వింటాలకు రూ.1000 నుండి 1500 నష్టపోయారని అన్నారు. డైరీ ఫాం రైతులు, కోళ్ల ఫామ్ రైతులు నష్టపోతారని అన్నారు. దేశ సంపద సృష్టికర్తలైన కార్మికుల, కర్షకుల వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపిని దేశం నుండి తరిమికొట్టాలని అప్పుడే ప్రజా జీవితాల్లో వెలుగులు నిండుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జనగాం రాజమల్లు, సహయ కార్యదర్శి పున్నం రవి, మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ నాయకులు హరీష్, వెంకట్, ఆంజనేయులు, సంపత్ రెడ్డి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలువాల స్వామి, నాయకులు సంతోష్, శ్రీనివాస్, బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేల్దండి దామోదర్, నిఖిల్, ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఏ రామ్మోహన్రావు, వి వామన్ రావు, ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు చలిగాని శ్రీనివాస్ సముద్రాల కుమార్ ఇస్లావత్ గంగరాజు ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులు ఏం రాజయ్య, పి మల్లయ్య, మున్సిపల్ యూనియన్ నాయకులు కవ్వంపల్లి రవి, పోచయ్య, శ్యామ్, లారీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆరిఫ్, మొయినుద్దీన్ యూనివర్సిటీ నాయకులు శ్రీనివాస్, దేవేందర్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రీజియన్ కార్యదర్శి కాళిదాసు నాయకులు కొమురయ్య, రైల్వే అమాలి యూనియన్ కాసెట్టి లక్ష్మయ్య, దాసరి ప్రభాకర్, సివిల్ సప్లై హమాలీ యూనియన్ రాజేందర్, సంపత్ యాదవ్,ఉల్లిగడ్డ అమాలి యూనియన్ రాజు, సిమెంటు యూనియన్ వీరయ్య, ఆర్టీసీ హమాలి యూనియన్ పోశయ్య కిరణ్, గంజి హాయ్ రా నామాలు యూనియన్ ఆగయ్య, తదితరులు పాల్గొన్నారు. బి ఆర్ టి యు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దావు రాజ మల్లయ్య, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పొన్నం లింగయ్య, మున్సిపల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు బండారి సంపత్, పటేల్ ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి రాఘవులు, హమాలీ సంఘం అధ్యక్షుడు బొంకూరి రాములు, భవన నిర్మాణ రంగం అధ్యక్షులు మంజుల, మధ్యాహ్న భోజనం యూనియన్ అధ్యక్షులు మరియు మల్లయ్య, ఎల్లయ్య, చంద్రకళ, లక్ష్మి, సునంద టి యు సి ఐ నాయకులు కమలాకర్ కరుణాకర్ రాజమల్లు వ్యవసా కార్మిక సంఘం నాయకులు బి అశోక్, రైతు సంఘం నాయకులు పొన్నగంటి కేదారి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయకంటి శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు కే అరవింద్, గజ్జల శ్రీకాంత్, ఏఐవైఎఫ్ నాయకులు యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# మోహినీ అవతారంలో జగన్మోహనాకారుడు

తిరుపతి, **ఫిబ్రవరి 12 (హంస కలంన్యూస్):** శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు గురువారం ఉదయం 8 నుండి 9 గంటల వరకు మోహినీ రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై శ్రీనివాసుడు పల్లకీలో, తిరుచ్చిపై చిన్ని కృష్ణుడు ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. పల్లకీ ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, కేరళ కళాకారుల వాయిద్యాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

**మోహినీ అవతారం -- మాయా మోహ నాశనం**

ఈ అవతారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగివుందని, అదంతా తన లీలేనని స్వామి వారు తెలియజేస్తున్నారు. తన భక్తులుకానివారు ఈ జగన్మాయకు లోను కాక తప్పదని స్వామివారు ఈ రూపంలో చాటి చెబుతున్నారు. వాహన సేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈవో శ్రీ గోపినాథ్, కంకణబట్టార్ శ్రీ బాలాజీ రంగాచార్యులు, సూపరింటెండెంట్ శ్రీ రాజ్ కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ ముని కుమార్, ధనశేఖర్, ఆలయ అర్చకులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గరుడ వాహనం రాత్రి 7 గంటలకు విశేషమైన గరుడవాహనంపై శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారు కటాక్షించనున్నారు.

**గరుడ వాహనం -- సర్వపాప ప్రాయశ్చిత్తం**

పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా దాస ప్రపత్తికి తాను దాసుడనని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియచేస్తున్నారు. టీటీడీ ముఖ్య ప్రజాసంబంధాల అధికారిచే విడుదల చేయబడినది.

# నాలుగు లేబర్ కోడ్ చట్టాలు రద్దు చేసేంతవరకు ఉద్యమిస్తాం

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతధంగా కొనసాగించాలి

పేర్ల నాగయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి



తిరుమలగిరి **ఫిబ్రవరి 12 (హంస కలంన్యూస్):** మతోన్మాద ఫాసిస్టు కేంద్ర ప్రభుత్వం, నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేసేంతవరకు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతధంగా కొనసాగించేంతవరకు ఉద్యమాలు నిర్వహిస్తామని సి.పి.ఐ. (ఎం-ఎల్ )మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య అన్నారు. ఈరోజు దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో భాగంగా తిరుమలగిరిలోని మార్కెట్ యార్డ్ ఎదురుగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మరియు అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ, కార్మికుల శ్రమను బడా పెట్టుబడిదారులకు, కార్పొరేటు శక్తులకు దోచిపెట్టేటందుకు 27 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తేవడం జరిగిందని, ఈ నాలుగు లేబర్ కోడ్ చట్టాలు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని, కార్మికులపై అదనపు పని భారం పడే ప్రమాదం ఉన్నందున లేబర్ కోడ్ చట్టాలను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేసినారు. అంతేకాకుండా భీమరంగంలో 100% ప్రైవేట్ పెట్టుబడుదారులకు ఒప్పు చెప్పడం వలన సామాన్యుడి జీవిత భద్రత గాలిలో దీపం చందంగా తయారవుతుందని ఆయన హెచ్చరించారు. ఎలాంటి సుంకాలు లేకుండా విదేశీ ఉత్పత్తులను కూడా దేశంలోకి ఆహ్వానించడం అంటే భారతదేశ చిరు వ్యాపారులను దెబ్బతీయడమేనని ఆయన అన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న 70 శాతం వ్యవసాయ కార్మికులను మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం వలన, గ్రామీణ వ్యవసాయ కార్మికులను దిక్కులేని వారిగా నడిరోడ్డుపై వదిలేయడమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ కార్మిక వ్యతిరేక విధానాలు, ప్రజా ఉద్యమాలపై నిరంకుశ అణిచివేతను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కమిటీ సభ్యుడు కందుకూరి కొండయ్య, టి యు సి ఐ డివిజన్ కార్యదర్శి పరిపటి ఏకవరెడ్డి, ఉపాధ్యక్షులు గోపు సుధాకర్ రెడ్డి, అరుణోదయ కళాకారుడు దప్పు రవి, హమాలీ యూనియన్ నాయకులు దాసు, ఆటో యూనియన్ నాయకులు చింతకాయల లక్ష్మయ్య, మామిడి గట్టయ్య, ఎస్ కే పాషా, నర్రా శ్రీనివాస్, గజ్జి లక్ష్మయ్య,బొబ్బలి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# ర్యాలీలకు,సభలకు అనుమతి లేదు



పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

కౌంటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన

రామగుండం, **ఫిబ్రవరి 12 (హంస కలంన్యూస్):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్‌లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్,పెద్దపల్లి, సుల్తానాబాద్,మంథని మున్సిపాలిటీలు మరియు మంచిర్యాల జోన్‌లోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్,క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి,చెన్నూర్, లక్షెట్టిపేట మున్సిపాలిటీలలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,పారదర్శకంగా ఫలితాలు ప్రకటించేందుకు కఠినమైన మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.ఈ సందర్భంగా గోదావరిఖని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు,కౌంటింగ్ కేంద్రాలను పోలీస్ కమిషనర్ సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.ఓట్ల లెక్కింపు భద్రతలో భాగంగా కౌంటింగ్ కేంద్రాల లోపలి భాగం,బయటి ప్రాంగణం,వెలుపలి ప్రధాన రహదారుల వద్ద పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కౌంటింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో వెలుపలి రహదారుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి,అనధికార వాహనాలకు,వ్యక్తులకు అనుమతి లేకుండా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు గుంపులుగా చేరకుండా ఉండాలని సూచించారు.ప్రజలు,రాజకీయ ప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డును భద్రతా సిబ్బందికి చూపించిన వారికే కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశం ఉంటుందని తెలిపారు.మొబైల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ పరికరాలు,లైటర్లు వంటి నిషేధిత వస్తువులను కౌంటింగ్ హాల్లులోకి తీసుకెళ్లేందుకు అనుమతి లేదన్నారు.ర్యాలీలు,సభలు, సమావేశాలకు అనుమతి లేదని,బాణాసంచా,డీజేలను పూర్తిగా నిషేధించినట్లు స్పష్టం చేశారు.అధికారులు,పోలీసులు,ఏజెంట్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఏర్పాటు చేసిన భారీ భద్రతా బలగాలను ఏర్పాటు చేశామన్నారు.డీసీపీలు: 02,అడిషనల్ డీసీపీ: 01,ఏసీపీలు: 07,సీఐలు: 33,ఎస్ఐలు: 96,ఏఎస్ఐలు,హెడ్ కానిస్టేబుళ్లు: 149,కానిస్టేబుళ్లు: 518,హోంగార్డులు: 113,స్పెషల్ పార్టీ,ఆర్మ్ సిబ్బంది: 158 మొత్తం సుమారు 1075 మంది పోలీస్ మరియు భద్రతా సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.



# ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు?

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబినేషన్ లో 'ఆదర్శ కుటుంబం 47) సినిమా గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. టైటిల్, పోస్టర్ తోనే పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేసిన ఈ సినిమా విషయంలో ఒక ఆసక్తికరమైన చర్చ ఇప్పుడు సోషల్ మీడియాలో జరుగుతోంది. సాధారణంగా త్రివిక్రమ్ సినిమా అంటే టైటిల్ అనౌన్స్ మెంట్ తో పాటే మ్యూజిక్ డైరెక్టర్ పేరు కూడా బయటకు వచ్చేస్తుంది. కానీ ఈసారి పోస్టర్ లో టెక్నీషియన్స్ లిస్ట్ చూస్తే సంగీత దర్శకుడి పేరు కనిపించకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా నిజానికి సినిమా లాంచ్ సందర్భంగా స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ట్విట్టర్ లో ఈ ప్రాజెక్ట్ గురించి చాలా ఎమోషనల్ గా పోస్ట్ చేశారు. "ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాంబో ఇది" అంటూ విషెస్ చెప్పారు. దీంతో ఈ సినిమాకు తమనే మ్యూజిక్ ఇస్తున్నారని చాలామంది ఫిక్స్ అయ్యారు. కానీ అధికారిక పోస్టర్ లో ఆయన పేరు లేకపోవడంతో, ఆయన కేవలం ఒక అభిమానిగా లేదా శ్రేయోభిలాషిగా విష్ చేశారా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. త్రివిక్రమ్ కి అలాగే హారికా హాసిని బ్యానర్ కి తమన్ ఆస్థాన సంగీత విద్వాంసుడి లాంటి వారు. 'అల వైకుంఠపురములో' నుంచి మొన్నటి 'గుంటూరు కారం' వరకు అతనే కంటిన్యూ అవుతున్నాడు. మరోవైపు 'యానిమల్' ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ పేరు గట్టిగా వినిపిస్తోంది. ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగా తీస్తున్న 'స్పిరిట్' సినిమాకు కూడా ఆయనే పనిచేస్తున్నారు. వారి వల్లే పుష్ప2కు మరో రూ.500 కోట్లు కలెక్షన్లు పెరిగాయి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ విషయంలో హర్షవర్ధన్ కు మంచి పేరుంది. ఈ 'ఆదర్శ కుటుంబం' టైటిల్ కింద 47' అనే పవర్ ఫుల్ ట్యాగ్ ఉంది కాబట్టి, ఆ ఇంటెన్సిటీకి తగ్గట్టుగా హర్షవర్ధన్ అయితే న్యాయం చేస్తారని త్రివిక్రమ్ భావించి ఉండవచ్చు. కానీ దీనిపై క్లారిటీ ఇవ్వకపోవడం వెనుక పెద్ద ప్లానే ఉండి ఉంటుంది. సినిమా రిలీజ్ ను 2026 సమ్మర్ కు ప్లాన్ చేశారు. అంటే చేతిలో గట్టిగా నాలుగు నెలల సమయం మాత్రమే ఉంది. ఈ మూడు నెలల్లో షూటింగ్ పూర్తి చేసినా, పోస్ట్ ప్రొడక్షన్, మ్యూజిక్ సిట్టింగ్స్ కు కనీసం నెల రోజులు పడుతుంది. 50కి చేరువలో కూడా ఈ స్టంట్స్ ఏంటి మేడమ్! ఈ పాటికే మ్యూజిక్ డైరెక్టర్ ను ఫైనల్ చేయకపోతే పనులు ఆలస్యమయ్యే ప్రమాదం ఉంది. బహుశా మ్యూజిక్ డైరెక్టర్ ను ఫైనల్ చేసి ఉంటారు కానీ, సరైన సమయంలో సర్ ప్రైజ్ ఇవ్వాలని దాచిపెట్టి ఉండొచ్చు. ఇంతకుముందు త్రివిక్రమ్ 'గుంటూరు కారం' విషయంలో మ్యూజిక్ డైరెక్టర్ మార్పులపై జరిగిన రచ్చ మనకు తెలిసిందే. బహుశా ఆ అనుభవంతో ఈసారి తొందరపడి పేరు ప్రకటించకూడదని నిర్ణయించుకున్నారేమో. లేదా అనిరుధ్ లాంటి స్టార్ ను రంగంలోకి దింపే ఆలోచనలో ఉన్నారా అనేది కూడా తెలియాల్సి ఉంది. త్రివిక్రమ్ సినిమాలకు మ్యూజిక్ ఎంత పెద్ద ప్లస్ అయ్యిందో తెలిసిందే. కాబట్టి ఈసారి ఆ మ్యాజిక్ రిపీట్ చేసే బాధ్యత ఎవరికి అప్పగిస్తారో చూడాలి.

# రోషన్ 'మోగ్లీ'.. సెన్సార్ అలా ఇచ్చిందేంటి?

**ఈ మేరకు ఇప్పటికే సోషల్ మీడియాలో కొత్త పోస్టర్ తో ప్రకటించిన మేకర్స్..**

**తాజాగా సెన్సార్ ఫార్మాలిటీస్ ను పూర్తి చేసినట్లు తెలుస్తోంది.**



ప్రముఖ యాంకర్ సుమ కొడుకు రోషన్ కనకాల లీడ్ రోల్ లో రెండో సినిమాగా మోగ్లీ రూపొందిన విషయం తెలిసిందే. కలర్ ఫోటో మూవీతో నేషనల్ అవార్డు అందుకుని అందరి దృష్టిని ఆకర్షించిన సందీప్ రాజ్ దర్శకత్వం వహించిన ఆ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. విభిన్న అంశంతో రూపొందిన మోగ్లీ మూవీ డిసెంబర్ 12వ తేదీన రిలీజ్ చేస్తున్నట్లు కొద్ది రోజుల క్రితం మేకర్స్ అనౌన్స్ చేశారు. అంతకుముందే ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టారు. టీజర్, ట్రైలర్ సహా పలు ప్రమోషనల్ కంటెంట్ ను విడుదల చేసి ఆడియన్స్ లో మోగ్లీ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశారని చెప్పాలి. ఆదర్శ కుటుంబం: ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు? అయితే డిసెంబర్ 12న బాలయ్య అఖండ 2: తాండవం మూవీ.. ప్రేక్షకుల ముందుకు రాబోతుండడంతో మోగ్లీ వాయిదా పడింది. డిసెంబర్ 13వ తేదీన థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ మేరకు ఇప్పటికే సోషల్ మీడియాలో కొత్త పోస్టర్ తో ప్రకటించిన మేకర్స్.. తాజాగా సెన్సార్ ఫార్మాలిటీస్ ను పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు మేకర్స్ అనౌన్స్ చేయకపోయినా.. సోషల్ మీడియాలో సెన్సార్ సర్టిఫికెట్ వైరల్ గా మారింది. 160 నిమిషాల రన్ టైమ్ తో మోగ్లీ మూవీ ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు అందులో పొందుపరిచి ఉంది. అంతే కాదు.. మోగ్లీ మూవీ ఫైనల్ కాపీని చూసిన సెన్సార్ బోర్డు అధికారులు.. సినిమాకు ఏ సర్టిఫికెట్ ఇవ్వడం గమనార్హం. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా ఎందుకంటే ఇప్పటి వరకు మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ లో ఎలాంటి సెన్సిటివ్ కంటెంట్ ఎక్కడా కనిపించలేదు. టీజర్, ట్రైలర్ లో కూడా అలా ఏం లేదు. కానీ సెన్సార్ అధికారులు మాత్రం ఏ సర్టిఫికెట్ ఇచ్చారు. నిజానికి మూవీలో హింస, లైంగిక సన్నివేశాలు, అసభ్యకరమైన భాష వంటి అంశాలు ఉంటే ఏ సర్టిఫికెట్ ఇస్తుంటారు. సినిమాలు టీవీలో ప్రసారం కావడానికి ముందు కొన్ని సీన్స్ ట్రిమ్ చేయాలని చెబుతారు. సినిమాను 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే చూడాలని చెబుతారు. అయితే ఇప్పుడు మోగ్లీకి ఏ సర్టిఫికెట్ రావడం చర్చనీయాంశంగా మారింది. టీజర్, ట్రైలర్ లో సెన్సిటివ్ పాయింట్స్ లేకపోవడంతో అంతా డిస్కస్ చేసుకుంటున్నారు. కానీ అధికారులు జారీ చేయడంలో సినిమాలో సెన్సిటివ్ పాయింట్స్ ఉండవచ్చేమో. మరి సినిమా రిలీజ్ అయితే కానీ తెలియదు కదా.. వేచి చూడాలి.

# వారి వల్లే పుష్ప2కు మరో రూ.500 కోట్లు కలెక్షన్లు పెరిగాయి



ఒక్కో సారి చిన్న ఆలోచన మొత్తం అన్ని పరిస్థితుల్ని మార్చేస్తుంది. సినీ ఇండస్ట్రీ కూడా దీనికి అతీతం కాదు. ఓ చిన్న ప్రమోషనల్ ఐడియా తమ సినిమా రూపురేఖల్నే మార్చేసిందని చెప్తున్నారు టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతల్లో ఒకరైన రవి శంకర్. పుష్ప2 సినిమాకు బీహార్ లో చేసిన ఈవెంట్ వల్ల మూవీకి మంచి క్రేజ్ రావడంతో పాటూ కలెక్షన్లు కూడా బాగా పెరిగాయని ఆయన చెప్పారు. తెలుగు సినిమాలకు నార్త్ లో క్రేజ్ ఆదర్శ కుటుంబం: ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు? ఈ మధ్య టాలీవుడ్ సినిమాలకు నార్త్ లో మంచి క్రేజ్ ఏర్పడటం వల్ల అక్కడ్నుంచి విపరీతమైన కలెక్షన్లు వస్తున్నాయి. బాహుబలి సినిమా నుంచి రీసెంట్ గా వచ్చిన పుష్ప2 వరకు అన్నీ బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్లు అవగా, ఆ సినిమా కలెక్షన్లలో ఎక్కువ భాగం నార్త్ నుంచి వచ్చినవే. బాహుబలి మూవీ తెలుగు రాష్ట్రాల మార్కెట్ నుంచి రూ.330-రూ.350 కోట్లు కలెక్ట్ చేస్తే నార్త్ ఇండియా, హిందీ, ఓవర్సీస్ నుంచి రూ.1000 కోట్లకు పైగా కలెక్ట్ చేసింది. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా బీహార్ ఈవెంట్ తో పెరిగిన కలెక్షన్లు పుష్ప2 కూడా నార్త్ లో అలానే మ్యాజిక్ చేసింది. సౌత్ నుంచి దాదాపు రూ.320 కోట్లు వసూలు చేసిన పుష్ప2, నార్త్ ఇండియా, బాలీవుడ్, ఓవర్సీస్ నుంచి రూ.900 కోట్లకు పైగా వసూలు చేసిందని, మరీ ముఖ్యంగా బీహార్ నుంచి ఈ సినిమాకు వచ్చిన కలెక్షన్లు ఎవరూ ఊహించలేదని రవి శంకర్ వెల్లడించారు. దానికి కారణం బీహార్ లో చేసిన భారీ ఈవెంటేనని, ఆ ఈవెంట్ చేయాలనే ఆలోచన చాయ్ బిస్కెట్ టీమ్ నుంచి వచ్చిందని ఆయన చెప్పారు. 50కి చేరువలో కూడా ఈ స్టంట్స్ ఏంటి మేడమ్! ఏదొక రోజు వేల కోట్ల బ్రాండ్ గా మారుతుంది పుష్ప2 ప్రమోషన్స్ కోసం పెద్ద కంపెనీలతో మీటింగ్స్ ఏర్పాటు చేశాక, శరత్, అనురాగ్ నుంచి బీహార్ ఈవెంట్ ఆలోచన వచ్చిందని, ఆ ఈవెంట్ తర్వాతే సినిమాకు హిందీ మార్కెట్ లో హైప్ ఒక్కసారిగా ఊపందుకుందని, ఆ రీజన్ తోనే తమకు హిందీ బాక్సాఫీస్ నుంచి అదనంగా రూ.500 కోట్ల ఆదాయం వచ్చిందని, మైత్రీ మరియు చాయ్ బిస్కెట్ కలిసి స్టార్ట్ అయ్యాయని, అప్పటినుంచి తాము చాయ్ బిస్కెట్ తో కలిసే వర్క్ చేస్తున్నామని, ఇప్పుడు చాయ్ షాట్స్ తో కలిసి వర్క్ చేయడానికి ఇంట్రెస్టింగ్ గా ఉన్నాయని, ఏదొక రోజు చాయ్ షాట్స్ వేల కోట్ల బ్రాండ్ గా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. చాయ్ బిస్కెట్ ను ప్రశంసిస్తూ రవి శంకర్ చేసిన ఆ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




# బేబమ్మ డ్యాన్స్.. ఇది ఎవరు గుర్తించలేదే..!

ఉప్పెన సినిమాతో తెలుగులో సూపర్ హిట్ అందుకున్న బేబమ్మ అలియాస్ కృతి శెట్టి తెలుగులో వరుస ఫ్లాపులు ఫేస్ చేస్తుండగా కోలీవుడ్ లో మాత్రం అమ్మడికి మంచి అవకాశాలు వస్తున్నాయి. కోలీవుడ్ స్టార్ కార్తితో వా వాతియార్ సినిమా చేసింది కృతి శెట్టి. ఈ సినిమాను తెలుగులో అన్నగారు వస్తారు టైటిల్ తో రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమా ఈవెంట్ లో కార్తి కృతి శెట్టిపై చేసిన కామెంట్స్ వైరల్ అయ్యాయి. కృతి శెట్టి తొలి సినిమా ఉప్పెన నుంచి ఇప్పటివరకు తెలుగులో 10 సినిమాల దాకా చేయగా అమ్మడిలో ఉన్న స్పెషల్ టాలెంట్ ని మన మేకర్స్ గుర్తించలేదు. ఆదర్శ కుటుంబం: ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు? కృతి శెట్టిలోని ఆ టాలెంట్.. కార్తి మాత్రం కృతి శెట్టిలోని ఆ టాలెంట్ గుర్తించాడు. ఈవెంట్ లో మాట్లాడుతూ కృతి శెట్టి డ్యాన్స్ బాగా చేస్తుందని. తనతో మాత్రం సెకండ్ మీటర్ లో చేయి మిగతా 3, 4 ఇంటి దగ్గర పెట్టిరా అని చెప్పానని సరదాగా మాట్లాడారు కార్తి. కృతి శెట్టి యాక్టింగ్ గురించి అందరు చెప్పారు కానీ ఆమె డ్యాన్స్ గురించి ఎవరు ఇప్పటివరకు ఇలా చెప్పలేదు. అందరు అమ్మడి రోల్స్ మీద రొటీన్ అంటూ కామెంట్ చేయడమే కానీ ఆమెలోని ఈ డ్యాన్స్ టాలెంట్ ని ఎంకరేజ్ చేయట్లేదు. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా కనీసం కృతి శెట్టి డ్యాన్స్ గురించి ఎవరు ఇప్పటివరకు ప్రస్తావించిన సందర్భాలు లేవు. కానీ కార్తి స్పెసిఫిక్ గా కృతి శెట్టి డ్యాన్స్ గురించి చెప్పడంతో అందరు కృతిలోని ఈ టాలెంట్ ని మన వాళ్లు ఎందుకు వాడుకోలేదని అంటున్నారు. కృతి శెట్టి కోలీవుడ్ ప్రయత్నాలు ఒకదానికి మించి మరొకటి అనేలా ఉన్నాయి. వా వాతియార్ తో పాటు రవి మోహన్ తో జినీ, ప్రదీప్ రంగనాథన్ తో ఎల్.ఐ.కె చేస్తుంది కృతి శెట్టి. డ్యాన్స్ ప్రధానంగా కృతికి అవకాశాలు.. వారి వల్లే పుష్ప2కు మరో రూ.500 కోట్లు కలెక్షన్లు పెరిగాయి అన్నగారు వస్తారు సినిమాతో మరోసారి తెలుగు ఆడియన్స్ ముందుకు వస్తుంది కృతి శెట్టి. మరి కార్తి చెప్పినట్టుగా ఆమె డ్యాన్స్ పెర్ఫార్మెన్స్ బాగుంటే మాత్రం తెలుగులో డ్యాన్స్ ప్రధానంగా అయినా కృతికి అవకాశాలు ఇస్తారేమో చూడాలి. కృతి శెట్టి కూడా తెలుగులో మళ్లీ బిజీ అవ్వాలని తెగ ప్రయత్నాలు చేస్తుంది. ఉప్పెన సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న కృతి శెట్టి ఆ తర్వాత వరుస ఆఫర్లు అందుకుంది. ఐతే ఆ టైంలో అన్ని వర్క్ అవుట్ అవుతాయనే ఉద్దేశ్యంతోనే కృతి శెట్టి ఆ సినిమాలు చేసింది. ఐతే బ్యాడ్ లక్ వల్ల సినిమాలన్నీ వరుసగా నిరాశ పరుస్తూ వచ్చాయి. ఐతే కోలీవుడ్ లో మాత్రం ఈసారి పకడ్బందీ ప్లానింగ్ తో వెళ్తుంది కృతి శెట్టి. కార్తి సినిమా హిట్ పడితే అక్కడ బోణీ తెరిచినట్టే. ఇక ప్రదీప్ లాంటి యూత్ హీరోతో నటించడం తో తమిళ్ లో ఆమెకు మరిన్ని ఛాన్స్ లు వస్తాయని చెప్పొచ్చు.

**కృతి శెట్టి తొలి సినిమా ఉప్పెన నుంచి ఇప్పటివరకు తెలుగులో 10 సినిమాల దాకా చేయగా అమ్మడిలో ఉన్న స్పెషల్ టాలెంట్ ని మన మేకర్స్ గుర్తించలేదు.**

# 50కి చేరువలో కూడా ఈ స్టంట్స్ ఏంటి మేడమ్!



సాధారణంగా ప్రతి మహిళలో కూడా 30 ఏళ్లు వచ్చాయి అంటే శరీరంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటాయి. ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే అటు ఆహారం విషయంలో ఇటు మానసికంగా ఎంతో దృఢంగా ఉండాలని వైద్యులు కూడా చెబుతూ ఉంటారు. ఇకపోతే మరికొంతమంది 50 ఏళ్ల వయసుకి చేరువలో కూడా ఎవరు ఊహించని స్టంట్స్ చేస్తూ అందరిని ఆశ్చర్యపరుస్తున్నారు. అలాంటి వారిలో ప్రముఖ నటి ప్రగతి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. 50 ఏళ్ల వయసుకి అత్యంత చేరువలో ఉన్న ఈమె ఒకవైపు నటిగా రాణిస్తూనే.. మరొకవైపు పవర్ లిఫ్టింగ్ లో భారతదేశానికి సిల్వర్ మెడల్స్ సాధించి అందరిని ఆశ్చర్యపరిచింది. ఆదర్శ కుటుంబం: ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు? ఇకపోతే తాజాగా జరిగిన ఏషియన్ ఓపెన్ అండ్ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2025 లో కూడా పాల్గొని డెడ్ లిఫ్ట్ విభాగంలో గోల్డ్ మెడల్, స్క్వాట్, బెంచ్ ప్రెస్ రెండు విభాగాల్లో సిల్వర్ మెడల్ అందుకుంది. ఓవరాల్ గా సిల్వర్ మెడల్ గెలుచుకున్నట్టు ప్రగతి చెప్పుకొచ్చింది. అలా నాలుగు మెడల్స్ సాధించి భారతదేశానికి గొప్ప పేరు తీసుకువచ్చింది. ఈ విజయం తర్వాత ఇండియాకి తిరిగి రావడంతో అభిమానులు , కుటుంబ సభ్యులు ఈమెకు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఇదిలా ఉండగా ఈ పోటీలకు వెళ్లకు ముందు కొన్ని రోజులుగా జిమ్ లో ఆమె కష్టపడుతున్న వీడియోలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్న విషయం తెలిసిందే. అందులో ఒక వీడియో ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షించింది. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా ముఖ్యంగా పవర్ లిఫ్టింగ్ తో అందరినీ ఆశ్చర్యపరుస్తున్న ప్రగతి ఇప్పుడు జంపింగ్ చేసి తన స్టామినా ఏంటో నిరూపించింది. జిమ్ లో ఎక్సర్సైజ్ లో భాగంగా ఒక పెద్ద ఉడెన్ బాక్స్ పైకి ఎటువంటి సహాయం లేకుండా జంప్ చేసి తన ఫిట్నెస్ ఎలా ఉందో చెప్పకనే చెప్పేసింది. మొత్తానికైతే ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ఇది చూసిన అభిమానులు, నెటిజన్లు 50కి చేరువలో కూడా ఈ స్టంట్స్ ఏంటి మేడం అంటూ కామెంట్ చేస్తున్నారు. మరి కొంతమంది సాహసాలు చేయడానికి వయసుతో సంబంధం లేదు అని కామెంట్ చేస్తున్నారు. మొత్తానికి అయితే ప్రగతి టాలెంట్ కి అభిమానులు, నెటిజన్లు, సెలబ్రిటీలు ఇలా ప్రతి ఒక్కరు కూడా ఫిదా అవుతున్నారు. వారి వల్లే పుష్ప2కు మరో రూ.500 కోట్లు కలెక్షన్లు పెరిగాయి ప్రగతి విషయానికి వస్తే ఒకప్పుడు క్యారెక్టర్ ఆర్టిస్టు పాత్రలతో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న ఈమె.. కరోనా వచ్చిన తర్వాత ఖాళీగా ఉండలేక సోషల్ మీడియాలో రీల్స్ చేస్తూ వైరల్ అయింది. పబ్లిక్ లో కూడా తీన్మార్ స్టెప్పులతో విపరీతంగా పాపులారిటీ అందుకున్న ఈమె .. ఇప్పుడు ఏకంగా పవర్ లిఫ్టింగ్ లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ మెడల్స్ సాధిస్తూ అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది. ఏది ఏమైనా ఒకవైపు నటిగా మరొకవైపు ఇలా తన క్రేజ్ పెంపొందించుకుంటోంది ప్రగతి.

# 45 భాషల్లో రామాయణ.. నెవ్వర్ బిఫోర్ ఏమో!

పవిత్ర ఇతిహాసం రామాయణం ఆధారంగా బాలీవుడ్ లో భారీ రేంజ్ లో రామాయణ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. నితేష్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. ప్రొడ్యూసర్ నమిత్ మల్హోత్రా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఆ సినిమా మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదలవ్వనున్నాయి. సినిమాలో రాముడి పాత్రలో బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ , సీతగా నేచురల్ బ్యూటీ సాయి పల్లవి, రావణుడిగా స్టార్ హీరో యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్, లక్ష్మణుడిగా రవి దూబే యాక్ట్ చేస్తున్నారు. ఇప్పటికే ఆడియన్స్ లో రామాయణ ప్రాజెక్టుపై భారీ అంచనాలు ఉండగా.. రీసెంట్ గా మేకర్స్ గ్లింప్స్ ను రిలీజ్ చేసి వాటిని ఆకాశాన్ని తాకేలా పెంచారు. ఆదర్శ కుటుంబం: ఇంతకు మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు? విజువల్ వండర్ గా సినిమా ఉండనుందని చెప్పకనే చెప్పిన గ్లింప్స్.. సోషల్ మీడియాలో ఇప్పటికే ట్రెండింగ్ లో ఉంది. అంతలా అందరినీ ఆకట్టుకుంది. అయితే రామాయణ మేకర్స్ గ్లింప్స్ అరబిక్ వెర్షన్ ను ఇటీవల రిలీజ్ చేశారు. దీంతో సినిమాను అరబిక్ భాషలో కూడా విడుదల చేయాలని మేకర్స్ ఫిక్స్ అయ్యారని అందరినీ ఫుల్ క్లారిటీ వచ్చేసింది. అయితే గ్లింప్స్ అరబిక్ వెర్షన్ ను విడుదల చేయడం ద్వారా సినిమా గ్లోబల్ ప్రమోషనల్ క్యాంపెయిన్ ను మేకర్స్ ప్రారంభించినట్లు అయింది. ఎందుకంటే ఓవరాల్ గా రామాయణ ప్రపంచవ్యాప్తంగా 45-50 భాషల్లో విడుదల అవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇలా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఎప్పుడూ జరిగినట్లు లేదు. అన్ని భాషలంటే నెవ్వర్ బిఫోర్ ఏమో. 20 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేశాను -ప్రియాంక చోప్రా నిజానికి.. అరబ్ దేశాల్లో రామాయణం ఆధారంగా నిర్మించిన మూవీ ఇప్పటివరకు ఏం లేదు. కానీ రామాయణ, మహాభారతాలను అరబిక్ భాషలోకి అనువదించే ప్రయత్నాలు జరిగాయి. ప్రముఖ లెబనీస్ కవి వాడి-అల్-బుస్తానీ 2013లో రామాయణాన్ని అరబిక్ లోకి అనువదించారు. కువైట్‌కు చెందిన అబ్దుల్లా అల్ బరూన్ కూడా ఇతిహాసాలను అరబిక్ లో అనువదించారు. ఇప్పుడు రామాయణ మూవీ అరబిక్ లో కూడా రానుంది. సినిమాలోని కొన్ని పాత్రల పేర్లు స్థానిక సంస్కృతికి అనుగుణంగా మార్చుతారని కూడా ప్రచారం జరుగుతోంది. ఏదేమైనా రామాయణ మేకర్స్.. భారీ ప్లాన్ తో ముందుకు వెళ్తున్నారు. తమదైన శైలిలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. మరి బాలీవుడ్ రామాయణకు అరబ్ దేశాల్లో ఎలాంటి ఆదరణ లభిస్తుందో వేచి చూడాలి.

